జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
గురువారం | 19 | మార్చి | 2026 | పేజీలు : 11



# వల్మిడి శ్రీ సీతా రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష

- బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు భక్తులకు సకల ఏర్పాట్లు
- వివిధ శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** పాలకుర్తి మండలంలోని వల్మిడి శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల

మిగతా 2 లో...



2 లో..

# నీళ్లు లేని చెరువు నేను ఎలా బ్రతకాలి?

**చేపల వేదన, మత్స్యకారుల దుస్థితి**

**చెరువులు కబ్జా కావడంతో ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులు**

ఏటూరునాగారం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీలి విప్లవం కార్యక్రమం లక్ష్యాలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉచితంగా చేప పిల్లలను చెరువుల్లో వదిలినా, వాటి పెరుగుదలకు అవసరమైన నీటి వనరులు లేకపోవడంతో పరిస్థితి విషమంగా మారింది. కొద్ది నెలల క్రితం చెరువుల్లో వదిలిన చేప పిల్లలు ఇంకా సరిగా పెరగకముందే, చెరువులు ఎండిపోవడంతో అవి మృతి చెందుతున్నాయి. "నీళ్లు లేని చెరువులో నేను ఎలా బ్రతకాలి?" అన్నట్లుగా చేపల పరిస్థితి మారగా, వాటిపైనే ఆధారపడి జీవించే మత్స్యకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● ఏటూర్ నాగారం, ప్రజాజ్యోతి



# ఉజ్వల భవిష్యత్తుకు ఉగాది తోడ్పడాలి

**ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు**

**వర్ధన్నపేట, మార్చి 18, ప్రజాజ్యోతి:** ఉజ్వల భవిష్యత్తుకు శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ తోడ్పడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని, కష్టాలు తొలగి ఆనందమయ జీవితానికి నాంది కావాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా

మిగతా 2 లో...

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

- పాడిపంటలతో కళాకలడాలి
- పరాభవ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** పరాభవ నూతన సంవత్సరంలో ములుగు జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి హపంటలు వృద్ధి చెంది రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు వెల్లువిరవాలని

మిగతా 2 లో...

# యాసంగి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 18, (ప్రజా జ్యోతి):** యాసంగి వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యాసంగి వరి ధాన్యం సేకరణ పై వ్యవసాయ శాఖ. సివిల్ సప్లై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రైతులు యాసంగి వరి ధాన్యాన్ని విక్రయించే నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో

మిగతా 2 లో...

# ఉజ్వల భవిష్యత్తుకు ఉగాది తోడ్పడాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిలుస్తుందని చెప్పారు. కొత్త ఆశలు, లక్ష్యాలు, ఆలోచనలకు ఉగాది నాంది పలుకుతుందన్నారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఉజ్వల భవిష్యత్తు నెలకొని రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలని కోరుకున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ద్వారా ప్రజల జీవితాల్లో సంతోషం పెరగాలని అభిలషించారు. అలాగే ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఈ సంవత్సరం నిరుద్యోగులకు ఉద్యోగాల సంవత్సరం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం లో ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.

# వల్మిడి శ్రీ సీతా రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాట్ల పైన బుధవారం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డీసీపీ రాజ మహేంద్ర నాయక్, సంబంధిత అధికారులతో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సవాల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేయాలని ఆయా శాఖల అధికారులు వారి పరిధిలో గల ఏర్పాట్లన్ని పక్కాగా చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారంగా సీటింగ్ ఏర్పాట్లు ఉండాలని, విద్యుత్ సరఫరాలో ఆటంకం ఉండకూడదని, ట్రాఫిక్, క్యూలైన్, పార్కింగ్ తదితర అంశాల్లో భక్తులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్వామి వారి దర్శనం సులభంగా దర్శనం చేసుకొని వెళ్లేలా పోలీస్ బందో బస్తు ఉండాలని, త్రాగు నీటి కోసం మంచి నీళ్ల ట్యాంకర్ లని, మెడికల్ క్యాంపుని ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా సరిపడా బస్సులను ఆర్టీసీ వారు అందుబాటులో పెట్టాలని, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు అవసరమైన చోట రోడ్ మరమ్మత్తులు చేయాలని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లను పంపించాలని, ఫైర్ వెహికిల్ కూడా అందుబాటులో పెట్టాలని, శానిటేషన్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు, భోజనాలను చెక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకన్న, ఏసీపీ నర్సయ్య, ఆలయ ఈఓ, పాలకుర్తి తహసీల్దార్, విద్యుత్, వైద్య, పంచాయతీ రాజ్, పోలీస్, ఆర్టీసీ, ఫైర్, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగ ఎంతో గొప్పదైన పండుగని పండుగ సందర్భంగా షడ్రుచులు స్వీకరించడం, దైవంతో భక్తి చాటడం చెప్పుకోదగ్గ విశేషమని అన్నారు. ప్రతి ఒక్కరి భవిష్యత్తులో వివరించే పంచాంగం ఇదే రోజు విలువరించడం ఈ పండుగ ప్రత్యేకత అని ఆయన కొనియాడారు.కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని,ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని ఆయన పేర్కొన్నారు.



# నీళ్లు లేని చెరువు నేను ఎలా బ్రతకాలి?

**చేపల వేదన, మత్స్యకారుల దుస్థితి**

**చెరువులు కబ్జా కావడంతో ఉపాధి కోల్పోతున్న మత్స్యకారులు**

**ఏటూరునాగారం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీలి విప్లవం కార్యక్రమం లక్ష్యాలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉచితంగా చేప పిల్లలను చెరువుల్లో వదిలినా, వాటి పెరుగుదలకు అవసరమైన నీటి వనరులు లేకపోవడంతో పరిస్థితి విషమంగా మారింది. కొద్ది నెలల క్రితం చెరువుల్లో వదిలిన చేప పిల్లలు ఇంకా సరిగా పెరగకముందే, చెరువులు ఎండిపోవడంతో అవి మృతి చెందుతున్నాయి. "నీళ్లు లేని చెరువులో నేను ఎలా బ్రతకాలి?" అన్నట్లుగా చేపల పరిస్థితి మారగా, వాటిపైనే ఆధారపడి జీవించే మత్స్యకారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

● ఏటూర్ నాగారం, ప్రజాజ్యోతి

స్థానికుల ఆరోపణల ప్రకారం, చెరువులు ఆక్రమణలకు గురవడం, నీటి నిల్వలు లేకపోవడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. చెరువు శిఖం భూములు, ఇనాం భూములు, ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములు అక్రమంగా కబ్జా కావడంతో నీటి ప్రవాహం అడ్డంకులు ఎదుర్కొంటోంది. ఫలితంగా వర్షాకాలం తర్వాత కూడా చెరువుల్లో నీరు నిల్వ ఉండడం లేదు. చేపల వృత్తినే ఆధారంగా జీవిస్తున్న కుటుంబాలు ఇప్పుడు రోజువారీ కూలీ పనులకే పరిమితమవుతున్నాయి. "ప్రభుత్వం చేప పిల్లలు ఇస్తుంది, కానీ వాటిని పెంచడానికి అవసరమైన నీరు లేకపోతే మాకు ఉపయోగం ఏమిటి?" అని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అధికారుల నిర్లక్ష్యం కూడా ఈ పరిస్థితికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెరువుల పరిరక్షణ, ఆక్రమణల నివారణ,



నీటి వనరుల నిర్వహణలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. "ఎవరూ ఏం చేయలేరనే ధీమాతో కబ్జాలు పెరుగుతున్నాయి" అని స్థానికులు అంటున్నారు. చెరువులపై జరిగిన ఆక్రమణలను తక్షణం తొలగించాలి చెరువుల్లో నీటి నిల్వలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి మత్స్యకారులకు తగిన నష్టపరిహారం అందించాలి నీలి విప్లవం పథకాన్ని సమర్థంగా అమలు చేయాలి ప్రభుత్వం చేప పిల్లల పంపిణీతో పాటు, వాటి పెరుగుదలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా కల్పించకపోతే, మత్స్యకారుల జీవితం మరింత సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటూర్ నాగారం లో గొలుసు కట్టు చెరువులు. కుంటలు కబ్జాలు చేసి ప్లాట్లు చేసుకొని అముకుంటున్నారు. కొందరూ బాడా బాబులు ఇంకొందరు ప్రభుత్వం కి ఎటువంటి పన్ను చెల్లించకుండా ఎంచక్కా పొలాలు చేసుకుంటూన్నారు. ఇప్పటికే ఆయన అధికారులు స్పందించి చెరువులు హద్దులు వేసి అక్రమ కబ్జాదారుల పైన వాల్ట చట్టం 2002.2006 క్రింద కఠినంగా శిక్షించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

**అధికారులు పట్టించుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటి..?**

చెరువు శిఖం భూములు గిరిజనేతరుల చేతుల్లో బంధీ కావడంతో వాటిని ప్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తుంటే స్థానిక రెవెన్యూ అధికారులు. ఇరిగేషన్ అధికారులు తమకేమీ పట్టి పట్టనట్లు వ్యవహరించడం వెనుక అంతర్యం ఏమిటి అంటూ అధికారుల తీరుపై పలువురు ఆ గ్రామాల ప్రజలు. దళిత గిరిజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి...)



ధాన్యము డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో గన్నీ సంచులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నేరుగా మిల్లర్ల వద్దకు గాని ఎఫ్ సి ఐ కొనుగోలు కేంద్రం వద్ద గాని సకాలంలో డంపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సొసైటీ గ్రామ సెక్రెటరీ, సెంటర్ ఇన్చార్జిలు, నోడల్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ సమన్వయంతో పనిచేసి సరియైన రీతిలో రైతుల వద్ద వివరాలు సేకరించి ఆయా రైతులు ధాన్యాన్ని ఎక్కడికి తరలించాలో టోకెన్ పద్ధతి ద్వారా ముందుగానే తెలియజేయాలని అన్నారు. రైతుల ఆధార్ నెంబర్ ఆధారంగా ధాన్యం వివరాలు, వెహికల్ నెంబర్, సాగు చేసిన విస్తీర్ణం అమ్మకానికి వచ్చిన ధాన్యం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా నమోదు చేయడం ద్వారా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం విక్రయించడం జరుగుతుందని ఆమె తెలిపారు మిల్లర్లకు పోయే ధాన్యం తిరిగి పంపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హమాలీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా మొత్తంలో హమాలీలకు రేటును నిర్ధారించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణలో సంబంధిత శాఖలు సమన్వయంతో ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, ఇతర శాఖల అధికారులు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో ప్రత్యేక వైద్య శిబిరంతో ప్రజలకు సేవలు





**హసన్‌పర్తి,మార్చి-18(ప్రజాజ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హసన్‌పర్తి మండల కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య శిబిరాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో స్త్రీల వైద్యం, సాధారణ వైద్యం, ఎముకలు–కీళ్ల వైద్యం, కంటి వైద్యం, పిల్లల వైద్యం, దంత వైద్యం నిపుణులు పాల్గొని ప్రజలకు సేవలు అందించారు.శిబిరంలో మొత్తం 408 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో 54 మందిని మెరుగైన చికిత్స కోసం మహాత్మా గాంధీ ఆసుపత్రికి పంపించారు.ప్రత్యేకంగా కంటి పరీక్షలు 62 మందికి, దంత పరీక్షలు 32 మందికి, స్త్రీల వైద్యం 65 మందికి, ఎముకల వైద్యం 115 మందికి, పిల్లల వైద్యం 18 మందికి, సాధారణ వైద్యం 116 మందికి అందించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సుమన వాణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ రామ్ భార్గవ్, డాక్టర్ కృతిక, డాక్టర్ ప్రహసిత్, డాక్టర్ సురేష్, డాక్టర్ మల్లేష్, డాక్టర్ క్రాంతి, డాక్టర్ మానస, డాక్టర్ విజయ, డాక్టర్ సాయి శ్రీ ,డాక్టర్ భరత్ వీరితోపాటు నర్సింగ్ సిబ్బంది విజయలక్ష్మి , జనార్ధన్, పర్యవేక్షకులు లచ్చులు, రుతమ్మ, ఆరోగ్య సహాయకులు సంతోష్, నాగయ్య, ఇంద్రారెడ్డి, మోసిన్, ఆశాలు, మాస్ మీడియా ప్రతినిధి అశోక్ రెడ్డి, ఆరోగ్య కేంద్ర అధికారి మాధవరెడ్డి తదితరులు హాజరయ్యారు.స్థానిక నాయకులు కనపర్తి కిరణ్, పొరశెట్టి శ్రీధర్ కూడా పాల్గొన్న వారిలో ఉన్నారు .

## విద్య వైద్య రంగాలకు బడ్జెట్లో సింహాభాగం కేటాయింపులు ఉండాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు



**ఎల్కతుర్తి మార్చ్ 18 (ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న బడ్జెట్లో పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యత నిస్తూ బడ్జెట్ కేటాయింపులు ఉండాలని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రతి ఏటా విద్య వైద్య రంగాలకు అతి తక్కువ బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ప్రభుత్వ విద్య వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అణగారిన వర్గాల పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయి ప్రభుత్వాలు అని అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్లో విద్య వైద్య రంగాలకు 30 శాతం పైగా కేటాయింపులు చేసి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి గత రెండేళ్ల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా యువతకు స్వయం ఉపాధి పథకాలు అందక నిరుద్యోగులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. ఇంకా యువతను మోసం చేయకుండా రాజీవ్ యువ వికాస పథకానికి నిధులు కేటాయించి యువతకు సబ్సిడీ రుణాలు అందేలా చేయాలి ఎస్సి ఎస్టి సబ్ ప్లాన్ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి రైతు కూలీలకు అసంఘటిత కార్మికులకు పంచాయతీ మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి చిన్న తరహా పరిశ్రమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. గత వర్షిక బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు కేటాయించిన నిధుల ఖర్చుపై చిత్తశుద్ధితో అసెంబ్లీలో చర్చ జరపాలి రాబోయే బడ్జెట్ కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాసే విధంగా కాకుండా పేదరిక నిర్మూలనకు తోడ్పాటు అందించే విధంగా ఈ బడ్జెట్ ఉండాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## వినియోగదారులు వస్తువు కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

- హసన్‌పర్తి సీఐ చేరాలు



**హసన్‌పర్తి,మార్చి-18(ప్రజాజ్యోతి):** వస్తువుల కొనుగోలు సమయంలో వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని హసన్‌పర్తి సీఐ చేరాలు సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా హసన్‌పర్తి వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "వినియోగదారుల చైతన్యం–హక్కుల సాధన" అనే కరపత్రాన్ని ఆయన సీఐ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకర్షణీయమైన ప్రకటనలకు మోసపోకుండా నాణ్యమైన వస్తువులనే వినియోగించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు సందర్భంలో చెల్లించిన మొత్తానికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, అలా చేస్తేనే వినియోగదారుల హక్కులు రక్షితమవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో అంతర్జాల లావాదేవీలు పెరుగుతున్నందున మరింత అప్రమత్తత అవసరమని చెప్పారు. యజమాన్యం ప్రత్యక్షంగా కనిపించకపోవడంతో చాలా మంది మోసపోతున్నారని, ఇలాంటి సందర్భాల్లో వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చని సూచించారు.ప్రభుత్వ, ప్రైవేటు సేవలలో జరిగే అలసత్వం, నాణ్యత లోపాలపై కూడా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. ప్రతి విషయంలో చట్టబద్ధంగా వ్యవహరించినప్పుడే వినియోగదారుడికి రక్షణ లభిస్తుందని హితవు పలికారు.ఈ సందర్భంగా కేంద్రం అధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ ఏడాది "సురక్షితమైనఉత్పత్తులు–నమ్మకమైన వినియోగదారులు" అనే అంశంతో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల చైతన్యానికి ప్రభుత్వాలు, సమాచార కేంద్రాలు కృషి చేయాలని పేర్కొన్నారు. వస్తువుల నాణ్యత, సేవలు, కొనుగోలు–అమ్మకాలు, తూనికలు–కొలతలు వంటి అంశాలు కమిషన్ పరిధిలోకి వస్తాయని తెలిపారు.వినియోగదారులు మోసపోయినప్పుడు ఎలాంటి రుసుము లేకుండా కమిషన్‌లో ఫిర్యాదు చేసి పరిహారం పొందవచ్చని చెప్పారు. ప్రస్తుతం వినియోగదారుల్లో చైతన్యం పెరుగుతోందని, ఫిర్యాదుల ద్వారా న్యాయం పొందుతున్నారని పేర్కొన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం అంతర్జాలం ద్వారా ఫిర్యాదులను కూడా స్వీకరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, తోపేల రమేష్, మీసరగొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కరించుకొని భద్రకాళి దేవాలయంలో వసంత నవరాత్రులు వైభవం

- సినీ నటీనటుల సందర్శన – ప్రత్యేక పూజలు
- ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు



**హనుమకొండ మార్చి18(ప్రజా జ్యోతి)** శ్రీ వరాభవ నామ నూతన సంవత్సర ఉగాది (యుగాది) పండుగను పురస్కరించుకొని గురువారం (మార్చి 19) వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వ హించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.ఉదయం 4 గంటలకు నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉత్సవానుజ్ఞ ప్రార్థనలు జరిపి అమ్మవారి అనుమతి సూచన వచ్చిన వెంటనే అభిషేకాలు నిర్వహిస్తారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. తరువాత అమ్మవారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం దేవాలయ ఆస్థాన సిద్ధాంతి అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఇదిలా ఉండగా, వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని "బ్యాండ్ మేళం" చిత్రం యూనిట్ సభ్యులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన హీరో రోషన్, హీరోయిన్ శ్రీదేవి, ప్రముఖ రచయిత మరియు నిర్మాత కోన వెంకట్, దర్శకుడు సతీష్‌లకు ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వర రావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సినిమా యూనిట్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మహదాశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా చిత్రం యూనిట్ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ నెల 26వ తేదీన విడుదల కానున్న "బ్యాండ్ మేళం" చిత్రం విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.అలాగే ఉగాది కొత్తసంవత్సరం సందర్భంగా తెలంగాణ శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవునూరి రాంమూర్తి ప్రజాపతి నేతృత్వంలో మట్టితో తయారు చేసిన కొత్త కుండలను భద్రకాళీ దేవస్థానానికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, ప్రభాకర్ ప్రజాపతి, అవునూరి సంతోష్, ఉరుసు సంఘం ప్రతినిధులు ఆవులూరి నాగరాజు, సముద్రాల రాజకోటి, ఆవుప్పూరి భాస్కర్, అవునూరి కుమారస్వామి, ఇజ్జగిరి రమేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై ప్రమాద ప్రాంతాల్లో సూచిక ఫలకాలు ఏర్పాటు




**హసన్‌పర్తి, మార్చి-18 (ప్రజా జ్యోతి):** ప్రయాణికుల భద్రతను ప్రధానంగా తీసుకొని యూనివర్సిటీ పోలీసుల ఆధ్వర్యంలో ఓఆర్ఆర్ మార్గంలో ప్రమాదాలు అధికంగా చోటుచేసుకునే ప్రాంతాల్లో సూచిక ఫలకాలను ఏర్పాటు చేశారు. "సురక్షితంగా చేరుదాం – సురక్షితంగా జీవిద్దాం" కార్యక్రమం భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.రెడ్డిపురం, పెగడపల్లి, ముచ్చర్ల, చింతగట్టు, దేవన్నపేట కూడళ్ల వద్ద రహదారి ఇరువైపులా మొత్తం పది సూచిక ఫలకాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఫలకాల ద్వారా వాహనదారులు ముందుగానే అప్రమత్తం అవుతూ జాగ్రత్తగా ప్రయాణించి ప్రమాదాలను నివారించగలరని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని కేయూసీ పోలీసు శాఖ అధికారులు నిర్వహించారు .

## మదీనా మసీదులో ఇఫ్తార్ విందు

**శాయంపేట మార్చి 18 ప్రజా జ్యోతి :** శాయంపేటలోని మదీనా మసీదు లో శాయంపేట ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు 30 రోజులపాటు రోజా ఉపవాస దీక్షను కొనసాగిస్తూ రంజాన్ మాసాన్ని జరుపుకుంటారని ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నా రు.ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరులు అందరూ ఎంతో సంతోషంగా ఉండాలని అల్లాని కోరుకుంటూ వారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీద్ అధ్యక్షులు మహమ్మద్ నాజర్, హిమాంసాబ్ అబ్దుల్లా అంకుశావలి,రాజ్ మహ్మద్, హైమత్, కరిముల్లా, చాంద్ పాషా,ఉస్మాన్,జహీర్, అక్బర్,మైలారం మాజీ ఎంపీటీసీ గడిపే విజయ విజయ్ కుమార్,తెలంగాణ ఉద్యమకారుల సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు పొడిచేటి గణేష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గాజే రాజేందర్, రంగు మహేందర్ 12 వార్డ్ మెంబర్ ధైనంపల్లి సుమన్ పాల్గొన్నారు.



## శ్రీ పరభావ నామ సంవత్సరం శుభాకాంక్షలు

- భక్తులకు వేదఆశీర్వచనంతో శుభాశీస్సులు
- ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి



**ఎల్కతుర్తి మార్చ్ 18 (ప్రజా జ్యోతి)** తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది సందర్భంగా ప్రారంభమవుతున్న శ్రీ పరభావ సంవత్సరం (2026 2027)కు ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశుపతి నాథ స్వామి దేవస్థానం ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగతోనే కొత్త తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుందని ఈ సంవత్సరం పేరు పరభావ నామ సంవత్సరం అని పంచాంగం లో పేర్కొనబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రతి సంవత్సరం ఉగాది రోజున ఆలయాలలో పంచాంగం శ్రావణం నిర్వహించడం సాంప్రదాయమని భక్తులు దేవుని దర్శనం చేసుకొని వేద ఆశీర్వచనాలు పొందడం ద్వారా సంవత్సరాన్ని శుభంగా ప్రారంభించుకోవాలని సూచించారు. ఉగాది పండుగ వసంత రుతువు ఆరంభాన్ని సూచించే పర్వదినంగా భావించబడుతూ కొత్త ఆశలు కొత్త సంకల్పాలకు శ్రీకారం చుట్టే రోజు అని వివరించారు. శ్రీ పశుపతినాథ్ స్వామి అనుగ్రహంతో ఈ నూతన సంవత్సరంలో భక్తులందరికీ ఆయురారోగ్యాలు ఐశ్వర్యం శాంతి సంతోషాలు కలగాలని ఆయన ప్రార్థించారు. సమాజంలో సత్సంకల్పాలు పెరిగి ప్రజలందరూ ధర్మ మార్గంలో నడుచుకుంటూ సుఖ సంతోషాలతో జీవించాలని వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భక్తులు మరియు యావత్ ప్రజానీకానికి శ్రీ పరభావ నామ సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు సనాతన సాంప్రదాయాలను పాటిస్తూ ఆధ్యాత్మికతతో జీవించాలని కోరారు.

## ధర్మసాగర్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు



**ధర్మసాగర్, మార్చి18(ప్రజాజ్యోతి)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ధర్మసాగర్ మండలం చెందిన ముస్లిం సోదర సోదరీమణుల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఖుషి లాన్స్ హాల్‌లో జరిగింది.ఆయా మండలాల తహసీల్దారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ విందులో పెద్ద సంఖ్యలో ముస్లిం కుటుంబాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస విరమణ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం తరపున తోఫా (గిఫ్ట్ ప్యాకెట్లు) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ హాజరై మాట్లాడుతూ, రంజాన్ మాసం సోదరభావం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ప్రభు త్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ధర్మసాగర్ ఎమ్మార్వో సధానందం, వేలేరు ఎమ్మార్వో కొమి, ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ వేలేరు ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న ధర్మసాగర్ డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, ధర్మసాగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనిత ప్రజాప్రతినిధులు, అధికారులు, మత పెద్దలు , ఇతరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ఉద్యాన పంటలు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఎల్పుల సరిత హాజరయ్యారు.ఈ సందర్భంగా మహాదేవ్‌పూర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి వై. మణి పాల్గొని రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. మహాదేవ్‌పూర్ డివిజన్ పరిధిలో మల్హర్ రావు, మహాముత్తారం, కాటారం, మహదేవపూర్, పలిమెల మండలాలు సుమారు 250 ఎకరాల్లో కూరగాయల సాగు జరుగుతోందని తెలిపారు.కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "రాష్ట్ర ఉద్యానవన ప్రణాళిక" కింద రైతులకు 50% సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా ఒక్క హెక్టారుకు రూ. 24,000 వరకు సబ్సిడీ లభిస్తుందని చెప్పారు.ఆయిల్ పంటల సాగుపై అవగాహన కల్పించారు.కార్యక్రమం అనంతరం రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు దేవిక, శ్రావణి, శ్రీజ, మనక్క, హెచ్ఈఓ రామ్‌దాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**ఎల్కతుర్తి మార్చ్ 18 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు నెట్టెం నారాయణ మాట్లాడుతూ, రైతాంగ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది అన్నారు. రైతుల డిమాండ్ రైతు భరోసా ఒకే తాపాలో రైతులందరికీ ఇవ్వాలని. రెండు లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలి. మొక్కజొన్న పంటకు మద్దతు ధర మార్కెట్ ద్వారా 2400కు కొనుగోలు చేయాలి. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. గాలి వాన తుఫాన్ కు నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి. సాదా బై నామ ద్వారా పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి. ప్రభుత్వం నుండి వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీలపై ట్రాక్టర్లు పనిముట్లు ఇవ్వాలి సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి. యూరియా యాప్ ను రైతులకు సక్రమంగా అవగాహన కల్పించాలి. తదితర డిమాండ్ తో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, రైతు సంఘం సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్రావు, జిల్లా నాయకులు పొన్నగంటి అశోక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ నిరుద్యోగులు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూళ్ళ రవి



**వర్ధన్నపేట మార్చి 18, ప్రజా జ్యోతి.** ఎస్సీ నిరుద్యోగులు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూళ రవి సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అర్హులైన ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలను అందిస్తున్నదని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ స్వంత వ్యాపారాలు ప్రారంభించి ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని కోరారు.ఈ రుణాల కోసం దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 17వ తేదీ నుంచి 24వ తేదీ వరకు కొనసాగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు సమీపంలోని మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకుని స్వయం ఉపాధి ద్వారా స్థిరమైన జీవనోపాధిని ఏర్పరుచుకోవాలని తూళ రవి పిలుపునిచ్చారు.

## రంజాన్ సందర్భంగా పాఠశాలలో పండ్ల పంపిణీ



**వర్ధన్నపేట మార్చి 18, ప్రజా జ్యోతి.** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట మండలం, ల్యాబర్తి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బుధవారం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.బత్తిని సురేష్ సలహా మేరకు పాఠశాల శ్రేయోభిలాషి ఎండి ఆరిఫ్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు అరటి పండ్లు, సంత్రలను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి ఆరోగ్యం, చదువుల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ, ముఖ్యంగా మార్నింగ్ వేకప్ కాల్ విధానాన్ని ఆయన అభినందించారు.ఇదివరకు కూడా విద్యార్థులకు ఇంగ్లీష్ లుసిడా హ్యాండ్‌రైటింగ్ పుస్తకాలను పంపిణీ చేసిన ఆరిఫ్, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు తన వంతు సహకారం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరం





**పర్వతగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి)** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ వరంగల్ జిల్లా మరియు పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం మండల పరిధిలోని సోమారం గ్రామ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ వి. కిరణ్ విద్యార్థులను పరీక్షించి, చర్మ సంబంధిత సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మొత్తం 87 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఉన్న చర్మ సమస్యలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు తగిన చికిత్సలు, మందులు అందించారు.విద్యార్థుల్లో సాధారణంగా కనిపించే చర్మ వ్యాధులు, అలర్జీలు, ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలను గుర్తించి, వాటి నివారణకు అవసరమైన సూచనలు కూడా వైద్యులు అందించారు. శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఇలాంటి సమస్యలను తగ్గించవచ్చని అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు నిపుణుల సేవలు అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తామని మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పట్టిక బెల్లం నాటు సారా స్వాధీనం

- ముగ్గురు నిందితుల అరెస్ట్



**నెక్కొండ, మార్చి 18(ప్రజా జ్యోతి)** మండలంలోని హరిచంద్ తండాలో బుధవారం ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. నివాస గృహాలే అడ్డాగా సాగుతున్న నాటు సారా తయారీ, విక్రయాల సమాచారంతో నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్ తమ బృందంతో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో సుమారు 2000 లీటర్ల గుడుంబా పానకాన్ని పోలీసులు ధ్వంసం చేశారు. అలాగే తయారీకి సిద్ధంగా ఉంచిన 50 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా సారా తయారు చేస్తున్నారనే ఆరోపణలపై తండాకు చెందిన రాజావత్ రాము, జాటోతు కిట్టయ్య, జాటోతు బిక్షపతిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సారా, ఇతర సామగ్రిని నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పల్లెల్లో నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# పర్వతగిరి కేజీబీవీ విద్యార్థినులకు పరీక్షా సామగ్రి పంపిణీ






**పర్వతగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి)** స్వచ్ఛంద సంస్థ ప్రజ్వల్ ఆధ్వర్యంలో, సేవ తరుణి లయన్స్ క్లబ్ (తొర్రూరు) సహకారంతో పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు పరీక్షల సందర్భంగా అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్స్, స్కేల్స్, పెన్స్, బల్బ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి కేజీబీవీ పర్వతగిరి స్పెషల్ ఆఫీసర్ నజియా సల్మా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సేవ తరుణి అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ, విద్యార్థినులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, సమాజానికి సేవ చేసే భావనను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే లయన్స్ క్లబ్ తరఫున నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, సీఆర్‌టీలూ, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తరఫున లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ. బిక్షపతి, ప్రజ్వల్ ఎఫ్‌సిఎల్ సుజాత, రమేష్, సీఆర్‌టీలూ సరోజ, విజయభారతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో మూడు సీట్లు సాధించిన గ్రీన్ వుడ్ విద్యార్థులు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో చదివే చిలుముల చైత్ర, చల్ల అభిక్, అజ్మీర మన్వితలు మంగళవారం వెలువడిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ప్రత్యేక శిక్షణ విద్యార్థుల యొక్క కఠోర శ్రమ వలన ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. ఈ సందర్భంగా సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ జెన్ను రవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తడి -పొడి చెత్తను వేర్వేరుగా స్వీకరించడం పై అవగాహన సదస్సు

- మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రామానంద్



**నర్సంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** నర్సంపేట తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ నర్సంపేట పట్టణం పరిధిలోని 5వ వార్డులోని మహిళలకు తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడంపై అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్, మున్సిపల్ అధికారులు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ గృహాల వద్దే తడి పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని తడి (కూరగాయల వ్యర్థాలు) పొడి (ప్లాస్టిక్,కాగితం) చెత్తను (పచ్చ,నీలం) ప్రత్యేక డబ్బాల్లో సేకరించాలని మహిళలకు తెలియజేశారు. ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే ప్రక్రియను పటిష్టం చేయాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్స్ మున్సిపల్ సిబ్బం ది చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పట్ట ణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని..పారిశుద్ధ్య లోపం లేని పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పొన్నాల మనిషా ప్రకాష్, మున్సిపల్ అధికారులు సిబ్బంది, 5వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైన గుడ్ మార్నింగ్ స్కూల్ విద్యార్థులు




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజాజ్యోతి)** మంగళవారం రోజున వెలువడిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ముగ్గురు గుడ్ మార్నింగ్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు స్కూల్ కరస్పాండెంట్ ఎం ఎం శశి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ లో చదివే ఎస్. షణ్ముఖ ప్రియా, ఏ. రిస్మిత, ఏ. కన్నయ్య ఎంపిక అయ్యారని అన్నారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన శిక్షణ విద్యార్థుల శ్రమ వలన ఈ విజయం సాధించామని ఉచితంగా నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను అందించే నవోదయ సంస్థలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు.


## ఉపాధి హామీ పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

- ఎన్ హెచ్ ఆర్ సి తరఫున ఎంపీడీవోకు మెమొరాండం



**పర్వతగిరి, మార్చి 18 (ప్రజా జ్యోతి)** పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో ప్రాథమిక సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ( ఎన్ హెచ్ ఆర్ సి ) డిమాండ్ చేసింది. ఈ మేరకు కమిటీ మండల ఇన్‌చార్జి గారె జయరాజ్ గురువారం పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల కారణంగా కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, పని ప్రదేశాల్లో నీడ కోసం షెడ్లు (చావనీలు), తాగునీరు, ఉష్ణత నివారణ చర్యలు, తగిన విశ్రాంతి సమయాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం–2005 లోని సెక్షన్ 26, షెడ్యూల్–2 ప్రకారం పని ప్రదేశాల్లో ఈ సౌకర్యాలు కల్పించడం కూలీల హక్కు అని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి, ఈ సౌకర్యాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, కూలీల హాజరు నమోదులో తలెత్తుతున్న సాంకేతిక సమస్యల కారణంగా వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని కూడా ఎంపీడీవోను కోరినట్లు తెలిపారు.

## కొవ్వూరు శారదకు ఎల్‌ఓసి ని మంజూరు చేయించిన - మంత్రి శ్రీధర్ బాబు



**పలిమెల మార్చి 18 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం బోడాయిగూడెం గ్రామానికి చెందిన కొవ్వూరి శారదకి బుధవారం రోజున బారిపరిశ్రమల మరియు ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎల్‌ఓసి ని మంజూరు చేయించడం జరిగింది. మండలంలోని బోడాయిగూడెం గ్రామానికి చెందిన కొవ్వూరి శారద అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం అపన హస్తం కోసం ఎదురుచూస్తున్న విషయం మండల నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కు సమాచారం అందించగా వెంటనే స్పందించి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా బాధితురాలకు వైద్య ఖర్చుల నిమిత్తం 3 లక్షల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించి హైదరాబాదు లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి మూడు లక్షల ఎల్‌ఓసి నీ మంజూరు చేయించిన మంత్రి కి కుటుంబ సభ్యులు మరియు మండల నాయకుల తో పాటు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక




**గాయపర్తి మార్చి 18 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్ ఆవరణలో ట్రస్మా (వడుప్సా) మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకోవడం మరియు జోన్ లెవల్ లో కోశాధికారి స్థానానికై ఎంపిక చేయడం జరిగిందని మండల ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు తంగేళ్ల రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 1. వడుప్సా (ట్రస్మా) వర్ధన్నపేట జోన్ లెవల్ లో మండలానికి చెందిన కే. సోమయ్య కోశాధికారిగా _ సెయింట్ మేరీ హై స్కూల్. కాట్రపల్లి. 2. మండల అధ్యక్షులుగా ఏనుగుతల రాము గారు _ ఎస్వీఆర్ పబ్లిక్ స్కూల్. కొండూరు. 3. కార్యదర్శిగా భూక్య శంకర్ గారిని _ నేతాజీ పబ్లిక్ స్కూల్. కొలన్ పల్లి. 4. కోశాధికారిగా సిరికొండ శ్రీనివాస్ రెడ్డి గారిని _ శ్రీ మహాత్మా హైస్కూల్. రాయపర్తి. 5. గౌరవ సలహాదారునిగా తంగేళ్ల రవిచందర్ ని లహరి పబ్లిక్ స్కూల్ _ రాయపర్తి నుండి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కుంట రమేష్, శిబుపాల్, వెలిశోజు శేఖర్, దురిశెట్టి రమేష్ మరియు ఎనగందుల సంతోష్ పాల్గొన్నారు.

## 20న మండల పరిషత్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

- ఎంపీడీఓ జి. కిషన్ వెల్లడి

**రాయపర్తి, మార్చి 18: (ప్రజాజ్యోతి)** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 20వ తేదీన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం పీ డి ఓ) జి. కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీస్తు జ్యోతి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరం మార్చి 20వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు. ముఖ్యంగా నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు పాత్రికేయ మిత్రుల ఆరోగ్య సంరక్షణార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తమ ఆరోగ్య సమస్యలపై నిపుణులైన వైద్యులచే ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చని, సలహాలు పొందవచ్చని పేర్కొన్నారు. అర్హులైన వారందరూ సమయపాలన పాటించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కిషన్ కోరారు.

## గుర్రం అశోక్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్

- చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 18 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఏ 1 కాంట్రాక్టర్ గుర్రం అశోక్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు,మండల పార్టీ నాయకులు ఐత రామ్ చందర్, చందు రామ్, మాజీ సర్పంచ్ లు గజావెల్లి ప్రసాద్, వశపాక కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు మైబు రెడ్డి, వశపాక మారయ్య, గజావెల్లి రాజు, బండి కుమార్, చిన్న యాకయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- అనిల్ రెడ్డి




**మహాముత్తారం,మార్చి 18. ప్రజాజ్యోతి**ఉగాదిని పురస్కరించుకొని ములుగుపల్లి ఎనిమిదవ వార్డు స భ్యులు అనిల్ రెడ్డి బుధవారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజ చేశారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆయుఆరోగ్యలతో ఉండాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో శ్రీ పరభవ నామసంవత్సర ఉగాది జరుపుకోవాలని ఆశించారు.ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజల అవస్థలు

- గోదాం వద్ద గేటు బయట పంపిణీ
- వినియోగదారుల ఆగ్రహం



**ఏటూర్ నాగారం మార్చి 18 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండలంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ గోదాం వద్దకు బుధవారం వచ్చిన ప్రజలకు లోపల సిలిండర్లు ఇవ్వకుండా గేటు బయటే ఇస్తామని సిబ్బంది చెప్పడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు.సిలిండర్ కోసం గంటల తరబడి వేచి ఉన్నప్పటికీ సరైన విధంగా పంపిణీ జరగడం లేదని, వృద్ధులు, మహిళలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గోదాం వద్ద ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం, సరైన క్రమబద్ధత లేకపోవడం వల్ల తోపులాట పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన విధానాల ప్రకారం ఇంటి వద్దకు గ్యాస్ సరఫరా చేయాల్సి ఉండగా, ఈ విధంగా గేటు బయట పంపిణీ చేయడం సరైనది కాదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ట్రస్మా వర్ధన్నపేట జోన్ అధ్యక్షుడిగా ఎర్రబెల్లి హరికుమార్ ఎన్నిక






**పర్వతగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వర్ధన్నపేట జోన్‌కు చెందిన ప్రైవేట్ పాఠశాలల రెండవ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్. రమేష్ రావు, రాష్ట్ర సలహాదారు కె. భూపాల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యన్. రమేష్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాలలను స్థాపించి విద్యార్థులను అభివృద్ధి చేయడం దేశ సేవతో సమానమని పేర్కొన్నారు. సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రైవేట్ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 68 శాతం విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లోనే విద్యను అభ్యసిస్తున్నారని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ట్రస్మా నాయకత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చని యాజమాన్యాలకు సూచించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట జోన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రబెల్లి హరికుమార్ (విశ్వ జెనిత్ స్కూల్, పర్వతగిరి) ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల సురేష్ (వికాస్ స్కూల్, కాపులకనపర్తి) కోశాధికారిగా కైతోజు సోమయ్య (సెయింట్ మేరీ హై స్కూల్, కాట్రపల్లి) చీఫ్ అడ్వైజర్‌గా మాధవి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు సిహెచ్ నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వర్లు, కోశాధికారి డి. రామ్మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్. సూర్యనారాయణ, జిల్లా చీఫ్ అడ్వైజర్ కె. చంద్రారెడ్డి, జిల్లా అడ్వైజర్ ఆర్. రవి, స్టేట్ ఈసీ మెంబర్ యం. వెంకటేశ్వర్లు, నర్సంపేట జోన్ అధ్యక్షుడు రమేష్, జిల్లా బాధ్యులు వెంకటేశ్వర్లు, గిరిధర్, శిభూపాల్, చంపకవల్లి జోన్ అడ్వైజర్ మాధవి రెడ్డి, జోన్ బాధ్యులు దేవేందర్, సుధాకర్‌తో పాటు ఐదు మండలాల పాఠశాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వేల్పుల యాకయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 18 ప్రజా జ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన వేల్పుల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా 50 కేజీ ల బియ్యం, నూనె క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన మండల పార్టీ ఎస్టీ సెల్. అధ్యక్షులు,గుగులోత్ జాజు నాయక్,మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, ఆకుల సమ్మయ్య, ఎండీ అంజాద్, తదితరులు పాల్గొన్నారూ.

## గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ రాపాక

- పద్మా బ్రహ్మచారి

**రాయపర్తి మార్చి 18 ప్రజాజ్యోతి**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో అంగడి ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ వద్ద గ్రామానికి నీరు వచ్చే ప్రధాన వాటర్ గేట్ వాల్ విరిగిపోవడంతో నీటి సమస్య ఏర్పడకూడదని సమస్య తెలుసుకొని బుధవారం వెనువెంటనే మరమతు పనులు చేయించడం జరిగింది. అదేవిధంగా గ్రామానికి వచ్చే మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మిషన్ భగీరథ అధికారులతో చర్చించి సమస్యను వివరించి గ్రామానికి సరిపడా నీరు అందించాలని కోరడం జరిగింది.మిషన్ భగీరథ అధికారులు గ్రామానికి విచ్చేసి సమస్యను తెలుసుకొని ప్రధాన పైపును తీయించి నీరు వాటర్ ట్యాంకులోనికి వెళ్లేలా మరమ్మతు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయానికి భక్తుల బహుమతి.. బీరువా, టేబుల్ అందజేత



**పర్వతగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి)**మండలంలోని గోపనపల్లి గ్రామంలోని శ్రీ దూడల మల్లికార్జునస్వామి దేవాలయానికి భక్తులు విలువైన సామాగ్రిని బహుకరించారు. నెక్కొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కుడికాల సోమశేఖరం గారి కుటుంబ సభ్యులు, తమ తల్లి కూడికల భాగ్యమ్మ జ్ఞాపకార్థం రూ.15,000 విలువైన బీరువా మరియు టేబుల్‌ను దేవాలయానికి అందజేశారు. దాతలుగా వెంకటేశ్వర్లు–లావణ్య, రఘువీర్–శ్రీలేఖ, సుధాకర్–అనిత కుటుంబాలు కలిసి ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కారీంగుల రాము మరియు గ్రామ పెద్దలు పాల్గొని దాతలను అభినందించారు.

## యూనిఫామ్ లు పంపిణీ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 18 (ప్రజాజ్యోతి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్ లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు స్వయంగా అన్నప్రసన్న చేయించి, యూనిఫామ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ హసీనాబాను మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో పిల్లలకు పోషకాహారం, విద్య మరియు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మహ్మద్ బిన్ అలీ, చీర్లవంచ చంద్రశేఖర్, సిడిపిఓ, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, ఆయమ్మలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిల్లలలో భాష సామర్థ్యాల అభివృద్ధికి కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి

- **పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్**






**నర్సంపేట మార్చి 18 (ప్రజా జ్యోతి )** నర్సంపేట పిల్లల్లో భాషా సామర్థ్యాల అభివృద్ధికి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడానికి ఇంగ్లీష్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ అరుణ్ పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం మార్కులే కాకుండా బాల్య దశ నుండే పిల్లలకు అన్ని భాషల పట్ల అవగాహన పెంచాలని, ముఖ్యంగా అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు ఉచ్చారణ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దీని కోసం పాఠశాల స్థాయి నుండే పిల్లల్లో సామర్థ్యాల పెంపు కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనందకరమని, తద్వారా పిల్లల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ బలపడతాయని వారు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అనుక్షణం జాగ్రత్తగా ఉండాలని, వారిలో నైతిక విలువలు పెంపొందింపజేయాలని, కన్న తల్లి దండ్రులు, గురువుల పట్ల గౌరవంతో ఉండేలా చూడాలని తద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లేనిచో వారి జీవితం అంధకారమవుతుందని డాక్టర్ అరుణ్ తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ పిల్లల్లో ఆంగ్ల భాషలో సామర్థ్యాల పెంపు కోసం తమ దినచర్యలో భాగంగా సెంటర్ ఫర్ ఫారిన్ అండ్ ఇంగ్లీష్ లాంగ్వేజెస్,( సీఫెల్ ) హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రతి రోజు ఒక పీరియడ్ ను కేటాయించి వారికి శిక్షణను అందించడం, తద్వారా వారిలోని నైపుణ్యతను పరిశీలించడం కోసం ప్రతీ విద్యా సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. మారుతున్న నేటి కాలంలో పిల్లల్లో నైతిక విలువలు లోపిస్తున్నాయని జీవన నైపుణ్యాలు – నైతిక విలువల పెంపుదల కోసం పాఠశాలలో ప్రతిరోజు సైకాలజిస్టుల పర్యవేక్షణలో తరగతులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఇంగ్లీష్ పేర్ లో భాగంగా విద్యార్థులు వివిధ రాష్ట్రాల, దేశాల వేష భాషలు బస్, రైల్వే స్టేషన్, ఎయిర్పోర్ట్లో ఉండే విధానం, హోటల్స్, రెస్టారెంట్, సాఫ్ట్ వేర్, ఫార్మా కంపెనీల్లో మాట్లాడే విధానం బ్యాంకులు, వివిధ ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రవర్తించే విధానం పోటీ పరీక్షలకు కావలసిన మానసిక స్థైర్యం పెంపుదల వంటి అంశాలను పిల్లలు ఒకరితో మరొకరు ఇంగ్లీషులోనే సంభాషిస్తూ చక్కటి వేషధారణలో నటించడం చూపర్లను ఎంతగానో ఆకర్షించింది. పిల్లలు ప్రదర్శించిన ప్లానిటోరియం నక్షత్ర గమనాలు, అంతరిక్షంలోని గెలాక్సీలు, పాలపుంతలు, వాటి గ మ్యం, ప్రవర్తించే విధానం ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ ఇన్చా ర్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్ర కాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సు ల్తానా, హారిక, వీరభద్రయ్య, సీఫెల్ ఇంచార్జిలు శ్రీజ, అమూల్య, స్పందన, ప్రణీత్, ప్రశాంత్ కుమార్, రాజేంద్రప్రసాద్, చెన్నస్వామి, అరుణ, గాయత్రి, దివ్యజ్యోతి, పృధ్వి, రాజేష్, రియాజ్ ల తో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన - గ్రామపంచాయతీ పాలకవర్గం



**పలిమేల మార్చి 18 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులను బుధవారం రోజున గ్రామపంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశం ఏర్పాటుచేసి పారిశుధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు అందించిన వారికి సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి ఆధ్వర్యం లో గ్రామ పంచాయతీ పాలక వర్గం తో కలిసి పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వైద్యాధికారులు వారికి ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి, ఉప సర్పంచ్ దందేర కామేశ్వరి, వార్డ్ సభ్యులు తోలం నరసింహారావు, తొర్రెం శ్రీనివాస్, ఆలం ప్రశాంతి, జనగామ రాజేశ్వరి, పెద్ది శేఖర్, పెద్ది బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఎఎన్ఎం పద్మ, ఐకెపి సిసి గోమాస రాంబాబు, ఆశా వర్కర్ పద్మ, ఐకెపి వివో ఏ ప్రభాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం






**పర్వతగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పర్వతగిరి మండలంలో సేవా కార్యక్రమాలు ఊపందుకున్నాయి. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేద మైనారిటీ కుటుంబాలకు సహాయంగా రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. తహసీల్దార్ వెంకట స్వామి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించగా, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ హారతి సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆయా గ్రామాల సర్పంచులకు రంజాన్ తోఫా కిట్లను అధికారికంగా అందజేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఈ కిట్లను పంపిణీ చేయనున్నారు. ఈ రంజాన్ తోఫా కిట్లలో పేద కుటుంబాలకు అవసరమైన బియ్యం, పప్పులు, నూనె, చక్కెర, ఇతర నిత్యావసర సరుకులు ఉండేలా ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటించే ముస్లిం సోదరులకు ఈ కిట్లు ఉపశమనంగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న నిరుపేద మైనారిటీ కుటుంబాలను గుర్తించి, వారికి రంజాన్ పండుగ సందర్భంగా అవసరమైన సహాయం అందించడం మన బాధ్యత. ఈ కిట్లు పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఉపయోగపడతాయి," అని అన్నారు. అలాగే, అధికారులు కూడా అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేసి, నిజంగా అవసరమైన వారికి కిట్లు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలవ్యాప్తంగా ఈ రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం త్వరలోనే పూర్తి స్థాయిలో కొనసాగనుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఆయా గ్రామాల సర్పంచులు, ముస్లిం పెద్దలు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గో రవాణా అడ్డుకున్న పోలీసులు

- **మూడు బొలెరో వాహనాలు పట్టివేత**
- **పల్ల రాజ్ గో అక్రమ రవాణా కి అడ్డు కట్ట పడుతుందా?**



**ఏటూర్ నాగారం మార్చి 18 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండలంలో బుధవారం తెల్లవారు జామున అక్రమంగా గోవులను తరలిస్తున్న మూడు బొలెరో వాహనాలను స్థానిక పోలీసులు పట్టుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, తెల్లవారు జామున గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న మూడు బొలెరో వాహనాలను ఆపి తనిఖీ చేశారు. వాహనాలలో అక్రమంగా గోవులను తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వాహనాలను స్వాధీనం చేసుకుని గోవులను రక్షించారు.ఈ ఘటనలో వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. గోవులను సురక్షితంగా సమీప గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా గో రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సి ఐ అనుముల శ్రీనివాస్ .ఎస్ ఐ మహేష్. సిబ్బంది పాల్గొన్నారు. **గో అక్రమ రవాణా అడ్డు కట్ట పడుతుందా?** నిత్యం ప్రతి రోజూ పదుల సంఖ్యలో మూగ జీవాలను హైదరాబాద్ కబేలాలకు తరలిస్తూ సంపాదనే ధ్యేయం గో అక్రమ రవాణా మాఫియా డాన్ చర్ల టూ హైదరాబాద్ కబేలాలకు మూగ జీవాలను తరలిస్తున్న అక్రమంగా తరలిస్తూన్న క్రమంలో ఏటూర్ నాగారం మండలం లోని రామన్న గూడెం గ్రామం కి చెందిన అక్రమ రవాణాదారుడు అందరికీ నేరుగా ముడుపులు ముట్ట చెప్పి బహిర్గతంగానే గో మాఫియా అక్రమంగా రవాణా కొంత మంది అధికారుల అండదండలతో బొలోరా వాహనాల్లో అక్రమంగా తరలిస్తూ తమను ఎవరూ ఏమి చేయలేరు అంటూ ధీమా వ్యక్తం చేస్తు అక్రమ రవాణా చేస్తూ అక్రమ రవాణా చేస్తున్న క్రమం లో పుష్ప తరహాలో కారు. ఒక అంబులెన్స్. ఇతర ఖరీదు వాహనాలు ఎస్కార్ట్ గా ఉంటూ ములుగు జిల్లా సరిహద్దులు దాటి ఉన్నరూ అంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికారులు మూగ జీవాలను కబేళాలకు తరలిస్తున్న అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు పశు సంపద ప్రేమికుల రైతులు కోరుతున్నారు

# రైతు మహోత్సవ ఆహ్వానం

- **రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **సంగెం మండల వ్యవసాయధికారి బి.జగదీశ్వర్**



**సంగెం,మార్చి18(ప్రజాజ్యోతి ):** మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లకు రైతు సోదరులకు ఈ నెల 21,22,తేదీలలో సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో రైతు మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే రైతులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులు సంగెం రైతు వేదిక నుండి ఉదయం 6:00 గంటలకు బయలుదేరి కార్యక్రమం ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం బస్సు తిరిగి చేరుకుంటుందని,వెళ్లాలనుకునే ఆసక్తి గల రైతులు తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయధికారి బి.జగదీశ్వర్ ఒక ప్రకటనలో కోరారు.

# చోరీ కేసు ఛేదనం.... ఇద్దరు అరెస్ట్..!

**పర్వతగిరి, మార్చి 18 (ప్రజాజ్యోతి )** మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన బాల్య శశిరేఖ ఇంట్లో ఇటీవల జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో సంబంధం ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ తెలిపారు. నర్సంపేటకు చెందిన జెట్టి అక్షయ్, ఖానాపూర్ కు చెందిన నాగేలి రవిని పోలీసులు అదుపులోకి తీసుకుని, కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కోర్టు వారికి రిమాండ్ విధించినట్లు అధికారులు వెల్లడించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు

- -నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి





**నర్సంపేట మర్చి18 (ప్రజా జ్యోతి)** నర్సంపేట రంజాన్ పండుగను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పద్మ శాలి గార్డెన్స్ నందు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఘనంగా (దావత్–ఏ–ఇఫ్తార్) విందు ఏర్పాటు చేయడం.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ హాజరై..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఇవ్వడం మత సామరస్యానికి నిదర్శనమని అన్నారు.రంజాన్ మాసం కేవలం ఉపవాసం మాత్రమే కాదని,అది పవిత్రత,సేవా గుణం ఆధ్యాత్మిక చింతనకు చిహ్నమని అన్నారు.మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని..మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.. నిరుపేద ముస్లింలు సైతం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని..లౌకికవాదానికి నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ,టౌన్ సిఐ, ఎస్సైలు,మున్సిపల్ కౌన్సిలర్స్,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

- - ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి )** ములుగు జిల్లా మల్లంపల్లి మండలపరిధి రామచంద్ర పురం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వేకు రైతులు సహకరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు. గురువారం మల్లంపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామంలోని రైతువేదికలో రామచంద్రపురం గ్రామంలోని 10500 ఎకరాల వ్యవసాయ భూమి రీ సర్వే,హద్దులు గుర్తించుటకు జిల్లా కలెక్టర్ దివాకర గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రామచంద్రాపూర్ భూములను రీ సర్వే నిర్వహించి భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో అనేక కారణాలవల్ల చాలామంది రైతులకు పట్టా పాస్ బుక్ లు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని వాటన్నిటికీ శాశ్వత పరిష్కారం చూపించేవిధంగా 10వేల 500 ఎకరాల వ్యవసాయ భూమిని 9 బ్లాక్ లుగా ఏర్పాటు చేసి 9 సర్వే బృందాలను ఏర్పాటు చేసి ఒక రోజు 50 నుంచి 75 మంది పట్టాదారుల భూములను రీ సర్వే చేయడానికి ప్రణాళికలు సిద్ధంచేశామని సూచించారు. రీ సర్వే నిర్వహించడానికి గ్రామస్తులు రైతులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ,ఆర్డీఓ వెంకటేష్,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, రామచంద్రపూర్,దేవనగర్, భూపాల్ నగర్,గుర్తూరు తండా,శివతండ సర్పంచులు దొంతి స్వరూప,సంతోష్, రమణారెడ్డి,రాజు నాయక్, భాస్కర్ సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎమ్ శ్రీ మోడల్ పాఠశాలలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ వర్క్ షాప్





**గణపురం ప్రజాజ్యోతి మర్చి 18** గణపురం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో బుధవారం నేషనల్ గ్రీన్ కార్ప్స్ వర్క్ షాప్ నిర్వహించారు. సలోడ్స్ మిల్లెట్ల వర్క్ షాపు కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మిల్లెట్ల తో తయారయ్యే ఆహార పదార్థాలు విద్యార్థుల చేత చేయించి ప్రదర్శించడం జరిగింది. ముఖ్యంగా సామలు, కొర్రలు, సజ్జలు, రాగులు అలికెల వంటి వాటిద్వారా లభించే పోషకాలు – ఫైబర్, విట మిన్లు, ఖనిజాల లకు సంబంధించి వివరించారు తాజా పండ్లతో ఫ్రూట్ సలాడ్ తయారీ చేయించి విద్యార్థులకు అందజేయడం జరిగిందని ప్రిన్సిపల్ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు

పరాభవం ఎరుగని ప్రగతి కావాలి ఈ ఉగాది
అహంకారం దరిచేరని వినతి కావాలి ఈ ఉగాది
అవమానం లేని ఆత్మీయత కావాలి ఈ ఉగాది
పరాభవ నామ సంవత్సరంలో.. పునర్జన్మ పొందాలి
ప్రతి ఆశీస్సుల ఈ ఉగాది!
గత అపజయాల చీకట్లు వీడి
నవ విజయాల బాటలో అడుగులు వేద్దాం..
విద్వేషాల నీడలు విడిచి
స్నేహ సౌరభాలతో అందరం కలిసి సాగుదాం..
ఈ 'పరాభవ' నామ సంవత్సరంలో..
అపజయాలు లేని విజయాలు మనవవ్వాలని,
అందరి జీవితాల్లో సుఖశాంతులు నిండాలని
ఆశిస్తూ..
అందరికీ ఉగాది శుభాకాంక్షలు!

**చుంచు రమేష్**
జర్నలిస్ట్,
సామాజిక కార్యకర్త



## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే-163జి పనులు

- భూమి కోల్పోయిన రైతులతో ఆర్బిట్రేషన్



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 18 (ప్రజా జ్యోతి):** జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే–163జి అభివృద్ధి పనుల నేపథ్యంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులపై అధికారులు ఆర్బిట్రేషన్ నిర్వహించారు. గీసుకొండ మండలం ఉకల్, నెక్కొండ మండలం వెంకటాపురం, అలంకానిపేట, నెక్కొండ, పత్తిపాక, పర్వతగిరి మండలం ఏనుగల్, సంగెం మండలం తీగరాజు పల్లి గ్రామాలకు చెందిన రైతులతో ఈ సమావేశం జరిగింది. భూసేకరణకు సంబంధించిన పరిహారం, ఇతర సమస్యలపై రైతుల అభ్యంతరాలను అధికారులు స్వీకరించి, వాటి పరిష్కారంపై చర్చించారు. రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, ఆర్డీవోలు, వరంగల్ నర్సంపేట సుమ ఉమారాణిలు, సంబంధిత మండలాల తాసిల్దారులు రైతులు పాల్గొన్నారు.

## రైతు మహోత్సవంలో రైతులు ఉత్సాహంగా పాల్గొనాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 18 (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మహోత్సవం 2026 లో రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైతులను కోరారు. బుధవారం వ్యవసాయ , ఉద్యానవన, ఆయిల్ ఫెడ్, అనుబంధ శాఖల అధికారులు, ఆర్టిసి డిపో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమానికి సంబంధించి రైతులకు ఎటువంటి సమస్య రాకుండా, ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణలో అతిపెద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల వంటి కార్యక్రమాలతో పాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు , యంత్ర పరికరాలకు సంబంధించిన ఎగ్జిబిషన్లు, స్టాళ్లు ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారని నేరుగా శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి గురువారం నుండి మొదలుకొని 22 వ తేది ఆదివారం వరకు నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతులు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, మార్కెటింగ్, ఉద్యానవన తదితర శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.


## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్ ల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 18** క్రికెట్ క్రీడాకారులకు గణపురం మండల కేంద్రానికి చెందిన మైనార్టీ మండల నాయకులు ఎస్ కె జానీ ఆధ్వర్యంలో క్రికెట్ ఆటగాళ్లకు బుధవారం టీషర్ట్ లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, బహదూర్. దేవేందర్. సమీర్. ఎండి పాషా. అనీల్ . ఆదిల్. శక్లిన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- - ఖిలా వరంగల్ ఏం ఆర్ ఓ కు
- వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు.l



**వరంగల్ సిటీ, మార్చి 18(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,అలాగే మండల పరిధిలో నీ సమస్య లను పరిష్కరించాలని కోరుతూ 17,డివిజన్ బిజెపి నాయకులు బుధవారం ఖిలా వరంగల్ మండల రెవెన్యూ అధికారి యం డి ఇక్బాల్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు బొజ్జం విజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదనీ, ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారనీ, ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదనీ మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నామనీ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమం లో 17 డివిజన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్‌లో సమస్యలపై బీజేపీ ఆందోళన



**వరంగల్ సిటీ, మార్చి 18(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 37, 38 డివిజన్లలో ఉన్న ప్రధాన సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 37వ డివిజన్‌లోని ఎస్సీ కాలనీ స్మశాన వాటిక సమస్యలను ప్రధానంగా ప్రస్తావించారు. ఆ స్మశాన వాటికలో కనీస సదుపాయాలు కూడా లేవని తెలిపారు. పార్థివ దేహం ఖననం అనంతరం స్నానం చేసేందుకు నీటి వసతి లేకపోవడం, అలాగే మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు సరైన రోడ్డు కూడా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

ఎవరైనా మరణించినప్పుడు జేసీబీతో ముందుగా ముల్లపొదలు తొలగించిన తర్వాతే స్మశానానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. స్మశాన వాటిక అభివృద్ధి కోసం 2018లో అప్పటి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినప్పటికీ, అది కార్య రూపం దాల్చలేదని విమర్శించారు. ఈ సమస్యలను బీజేపీ గుర్తించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల మహేష్ మాట్లాడుతూ, సమస్యలు అలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలకు తెలియజేస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీజేపీ తరపున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మున్నూరు కాపు స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం లేకపోవడాన్ని కూడా నాయకులు పరిశీలించారు.

మధ్యకోట లోని శివాలయం పరిసర రోడ్లు గుంతలతో ప్రమాదకరంగా మారాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఖిలా వరంగల్ మండలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే పడమర కోటలోని చిల్డ్రన్స్ పార్క్ అధ్వానంగా మారిందని, చెత్త చెదారం పేరుకుపోవడంతో దోమల బెడదతో పాటు దుర్వాసన తీవ్రంగా ఉందని తెలిపారు. వెంటనే శుభ్రపరిచి పార్క్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.


ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల మహేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎల్లబోయిన చంద్ర మోహన్, మండల ప్రధాన కార్యదర్శి గోళ్ల రాజ్‌కుమార్, జిల్లా మీడియా కార్యదర్శి అంకాల జనార్ధన్, మూర్తి, సుంకరి రాజు, మేకల రాజు, రాజేశ్వరి, స్వర్ణజ, బిల్లా కిషోర్, నందకిషోర్, బక్కి రంజిత్, ఏసిరెడ్డి రంజిత్, గట్టికొప్పుల వంశీ, కొలువుల అరుణ్, కందిమల్ల హస్తిక్, బరిగెల సందీప్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్సీ కాలనీ స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**గణపురం ప్రజాజ్యోతి మర్చి 18** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన గుర్రం రమాదేవి కుటుంబానికి శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దుంప నర్సయ్య ఆర్థిక సహాయంతో పాటు దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం సభ్యులు సామల సుధాకర్ మోత్కూరు రవి దుంప రాజు కూరపాటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## నేడు పట్టాభి రామస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 18** ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు గురువారం సాయంత్రం గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ బుధవారం తెలిపారు. వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఉంటుందని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు విజ్ఞప్తి చేశారు.

## ములుగు మున్సిపాలిటీకి రూ.కోటి 25 లక్షల నిధులు మంజూరు

- - 10 స్వచ్ఛ ఆటోలు,డోజర్ కొనుగోలు
- - సిఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి 25 లక్షల నిధులను మంజూరు చేసింది.ఈ నిధులతో 10 స్వచ్ఛ ఆటోలు,డోజర్ ను కొనుగోలు చేయనున్నారు. దీంతో వాడవాడలా తిరుగుతూ చెత్తను సేకరించడం సులభతరం కానుంది.మున్సిపాలిటీకి స్పెషల్ గ్రాంట్ కేటాయించడం పట్ల ములుగు మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం ములుగు జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క చిత్రపటాలకు కృతజ్ఞతలు తెలుపుతూ క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి, నల్లెల భరత్,మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా ఉగాది సంబరాలు



**వరంగల్ సిటీ, మార్చి 18(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఉగాది పర్వదినం సందర్భంగా బుధవారం ముందస్తు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, తెలుగు నూతన సంవత్సరాది అయిన ఉగాది లేదా యుగాది అనే పదాలు సంస్కృత భాష నుండి ఉద్భవించాయని తెలిపారు. “యుగ” అంటే కాలం, “ఆది” అంటే ఆరంభం అని అర్థమని వివరించారు. ఉగాది రోజున కొత్త పనులు, నిర్ణయాలు ప్రారంభించడం శుభప్రదమని, అలాగే కొత్త వస్తువులు కొనుగోలు చేయడం ఆనవాయితీగా ఉందన్నారు. తెలుగు ప్రజలు అనుసరించే చంద్రమాన పంచాంగం ప్రకారం చైత్రమాసం మొదటి రోజైన చైత్ర శుద్ధ పాడ్యమినాడు ఉగాది పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ సంవత్సరం ఉగాది “క్రోధి నామ సంవత్సరం”గా పిలువబడుతుందని చెప్పారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి, పండ్లు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు సాలెహా, పూర్ణిమ, తస్లీమా, నుస్రత్, ఫర్హత్, సుమలత, తులసి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.

- గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 18** కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరి మణులకు తోఫా కిట్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ వార్డు సభ్యులు అభేద చందు. మైనార్టీ మండల నాయకులు ఎస్.కె జాని. ఎస్.కె సైదులు. ఎండి యాకుబ్,అజీమ్. శక్లిన్, పాషా, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువశక్తి అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 18** ప్రభుత్వం రాజీవ్ యువశక్తి అమలు చేయకుంటే కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువత జీవితాలు మారుస్తామని చెప్పి "రాజీవ్ యువశక్తి" పేరుతో జిల్లాలో వేల సంఖ్యలో అప్లికేషన్లు స్వీకరించిందని, ఇప్పటివరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అధికారులు అధికార పార్టీకి ఏజెంట్లుగా మారి యువతను, ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాన్ని వెంటనే మానుకుని అమలు చేయగలిగే పథకాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.రెండున్నర సంవత్సరాలు గడిచినా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అన్ని గ్రామాల్లో అందలేదని, రైతులకు రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, రైతుబంధు సకాలంలో అందలేదని తెలిపారు. అలాగే వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు పెరగలేదని, హాస్టళ్ల నిర్మాణం జరగలేదని, యూరియా ఎరువులు సకాలంలో లభించలేదని అన్నారు.ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాదని, దళారి ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు యువతను మళ్లీ మోసం చేయడానికి టైంపాస్ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారని ఆరోపించారు.రాజీవ్ యువశక్తి పథకం పూర్తిగా అమలు చేసిన తర్వాతే ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ అప్లికేషన్లు స్వీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పడం ఖాయమని ధర్మ సమాజ్ పార్టీ తరపున హెచ్చరించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమం



**ఖానాపుర ం/ మార్చి: 18 (ప్రజా జ్యోతి)** ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీలో బుధవారం సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ఇకముందు కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుప్రజ తదితరులున్నారు.

## గృహ వంట గ్యాస్‌ను వాణిజ్యానికి వినియోగిస్తే కఠిన చర్యలు

- పౌర సరఫరాల తనిఖీ అధికారి భాస్కర్ల రాజు,
- ఆరు సిలిండర్లు స్వాధీనం



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 18** గృహ వంట గ్యాస్‌ను వాణిజ్యానికి వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల తనిఖీ అధికారి భాస్కర్ల రాజు హెచ్చరించారు., జిల్లా కలెక్టర్ ఆదేశాలతో, జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో, గణపురం తహశీల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామి సూచనతో బుధవారం గాంధీనగర్ గణపురం మండల కేంద్రాల్లోని పలు హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో గృహ వినియోగ గ్యాస్‌ను అక్రమంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గుర్తించి మొత్తం ఆరు గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం గణపురం లోని పౌర సరఫరాల శాఖ గోదాముకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు చెక్క దేవేందర్, రహ్మత్ పాషా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్ష సూచన..పంట కోతలు వాయిదా వేసుకోవాలి

- చెన్నారావుపేట మండల ఏవో చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి విజ్ఞప్తి.



**చెన్నారావుపేట మార్చి 18 ( ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం మార్చి 18 నుండి వారం రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని చెన్నారావు పేట మండల వ్యవసాయ అధికారి ఏవో చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి సూచించారు. అకాల వర్షాల వల్ల పంట నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాటించాల్సిన సూచనలను వివరించారు. పొలాల్లో కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న, మిరప తదితర పంటల కోతలను వారం రోజుల పాటు వాయిదా వేసుకోవాలనీ,వర్షం పూర్తిగా తగ్గిన తర్వాతే కోతలు మొదలుపెట్టడం శ్రేయస్కరం, అన్నారు.ఇదివరకే కోసి ఆరబోసిన మొక్కజొన్న కంకులు, ఎండు మిరప మరియు ఇతర పంట ఉత్పత్తులు తడవకుండా జాగ్రత్త పడాలనీ,నిల్వ ఉంచిన పంట దిగుబడులపై టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచి, నీరు లోపలికి వెళ్లకుండా పకడ్బందీగా భద్రపరచుకోవాలని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఈ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఏవో విజ్ఞప్తి చేశారు.

## వృద్ధుడికి అండగా నిలిచిన సహృదయ.

- హాస్పిటల్ బెడ్, వీల్‌చైర్ అందజేత.



**వర్దన్నపేట మార్చి 18 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామానికి చెందిన వృద్ధుడు తాటికాయల రాములు అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయనకు అవసరమైన హాస్పిటల్ బెడ్ మరియు వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమం (సహృదయ సేవా ట్రస్ట్) ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధుడి ఆరోగ్య సంరక్షణకు ఈ సామగ్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహృదయ సేవా ట్రస్ట్ నిర్వాహకులు మహమ్మద్ చోటు, మహమ్మద్ వలి పాల్గొన్నారు.

## "తెలుగులోగిలి ఉగాది"

సీ.
'శ్రీ' కరంబగు రీతి చిగురించె నేలమ్మ
'ప' సిడి కాంతులతోడ పరవశించ
'రా' రమ్మని బిలిచె ఆమని రాగాలు
'భ' క్తి భావము నింపి బతుకుదెలుప
'వ' చ్చె పరాభవ వత్సర నామమై
'ఉ' ల్లముల్ హర్షింప ఉత్సవమ్ము
'గా' నాలు కలకంఠి గాయముల్ మాన్పగా
'ది' వ్యమౌ పండుగ ఇలను వెలిసె
తే. గీ.
ములుగు లోగిలి విలసిల్లు ఉత్సవాలు
కవుల గళముల కైతలు కాంతినింప
తెలుగు లోగిలి నిండును తేటగాను
శుభము కూర్చును మనకంత శోభనముగ



ముదుంబై ప్రవీణ్ కుమార్
SA తెలుగు, కవి రచయిత
ములుగు

## జాగృతి విద్యానికేతన్ లో మిన్నంటిన ఉగాది సంబరాలు

- ఉగాది నూతన విజయాలకు ప్రతీక.





**చెన్నారావుపేట మార్చి 18 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల చైర్మన్ ఈగ సత్యనారాయణ విద్యార్థులకు ఉగాది పచ్చడి, భక్ష్యాలు పంపిణీ చేసి, షడ్రుచుల సమ్మేళనం జీవితంలోని సుఖదుఃఖాల సమాహారమని వివరించారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే సృష్టి ఆరంభమైందని, ఈ పండుగ నూతన విజయాలకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు గోవర్ధన గోదాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయారు. మామిడి తోరణాలు, ముగ్గులతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, ప్రకృతి మార్పును స్వాగతిస్తూ విద్యార్థులందరూ ఉత్సాహంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక, రజిత, మౌనిక,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. జల్లి పల్లె దవాఖాన పనులు అసంపూర్ణం!

- అద్దె భవనం ఖాళీ చేయాలంటున్న యజమాని..
- రోడ్డున పడ్డ వైద్య సేవలు.
- తక్షణమే ఉన్నతాధికారులు స్పందించాలని సర్పంచ్, గ్రామస్థుల డిమాండ్.



**చెన్నారావుపేట మార్చి 18 (ప్రజా జ్యోతి )**
తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు చెంతనే వైద్యం అందించాలనే సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పల్లె దవాఖాన'ల నిర్మాణం క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అభాసుపాలవుతోంది.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో నిర్మిస్తున్న పల్లె దవాఖాన భవనం సగంలోనే ఆగిపోవడంతో అటు సిబ్బందికి, ఇటు రోగులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు.గ్రామంలో పల్లె దవాఖాన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణితో పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు! ప్రస్తుతం ఈ దవాఖాన ఒక ప్రైవేట్ అద్దె భవనంలో కొనసాగుతోంది. అయితే, తాజాగా ఆ భవన యజమాని ఇల్లు ఖాళీ చేయాలని గట్టిగా చెప్పడంతో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అయోమయంలో పడ్డారు. ఎక్కడికి వెళ్లాలో తెలియక వారు స్థానిక సర్పంచ్ యాట సుధాకర్ ని ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ సుధాకర్, తన పాలకవర్గంతో కలిసి అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాన్ని పరిశీలించారు. సగం వరకు గోడలు కట్టి వదిలేసిన వైనాన్ని చూసి ఆయన విస్మయం వ్యక్తం చేశారు. భవన యజమానితో మాట్లాడి కొంత సమయం కోరినప్పటికీ, ఆయన వెంటనే ఖాళీ చేయాలని పట్టుబట్టడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీనిపై సర్పంచ్ మాట్లాడుతూ...కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గ్రామంలో వైద్య సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని వెంటనే మండల మరియు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.పల్లె దవాఖానకు కేటాయించిన నిధులు ఎన్ని? ఇప్పటివరకు ఎన్ని విడుదలయ్యాయి? నిధులు ఉన్నా పనులు ఎందుకు ఆగిపోయాయి? అని గ్రామస్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్‌పై లేనిపోని ఆరోపణలు చేసే కొందరు అధికార పార్టీ నేతలు, రెండేళ్లుగా అసంపూర్తిగా ఉన్న ఈ భవనాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. సొంత పార్టీ కాంట్రాక్టర్ల తప్పులను కప్పిపుచ్చుతూ ఇతరులపై విమర్శలు చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు.వెంటనే నిధుల వివరాలను వెల్లడించి, మరో కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించి భవనాన్ని పూర్తి చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెరుగు బాబు, వార్డు సభ్యులు అంబాల బిక్షపతి, పోలిశెట్టి చిట్టిబాబు, కోర్ర చిన్న మోహన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

- రంగాపురం సర్పంచ్.. ఓరుగంటి మాధురి




**నల్లబెల్లి, మార్చి 18(ప్రజా జ్యోతి ):** మండలంలోని సర్పంచుల సమస్యలపై రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు రాష్ట్రంలో మొత్తం 12,769 గ్రామపంచాయతీలసర్పంచులు ఎన్నికై, మూడు నెలలుపూర్తయ్యినప్పటికీ వారికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఒక సర్పంచి కి నెలకు 6,500 వేతనం కేటా యించబడగా, మూడు నెలలకు కలిపి 19,500 రావాల్సి ఉంది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగాసర్పంచులకు చెల్లించాల్సిన వేతనం సుమారు 24,89,95,500 గా ఉంది. ఈ పెం డింగ్ వేతనాలను తక్షణమేవిడుదల చేయాలని సర్పంచులు ప్ర భుత్వాన్ని వారు కోరారు. ప్రస్తుతం ఉన్న 6,500 వేతనాన్ని కనీ సం 10,000కు పెంచాలని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకుని సర్పంచుల సమస్యలనుపరిష్కరించాలని వారన్నారు.

# పాత ముగ్దుంపురంలో అభివృద్ధి పనుల జోరు

- రూపురేఖలు మారనున్న గ్రామం..సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం.
- సిసి రోడ్ పనులను ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో పనులు ప్రారంభం.



**చెన్నారావుపేట మార్చి 18 (ప్రజా జ్యోతి )** పాత ముగ్దుంపురం గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు... గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల పనులకు బుధవారం నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ భూమి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో,పర్యవేక్షణలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, గ్రామ సర్పంచ్ ననుమస కర్ణాకర్, కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ అల్వాల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మహమ్మద్ శంషోద్దీన్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధిపై అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రస్తావన పట్ల సర్పంచ్ క్రాంతి కుమార్ హర్షం



**కొడకండ్ల, మార్చి 18 ( ప్రజాజ్యోతి) :** పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి బుధవారం అసెంబ్లీలో కొడకండ్ల 24 గంటల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి అంశాన్ని ప్రస్తావించి, ప్రస్తుతం 07 పడకలతో కొనసాగుతున్న ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ప్రస్తావించడం పై రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడకండ్ల ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా సరైన వైద్య సదుపాయాలు లేక నాణ్యమైన వైద్య సేవల కోసం ఎదురుచూస్తున్నారని క్రాంతికుమార్ అన్నారు. ముఖ్యంగా గిరిజనులు, పేదలు, గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యవసర సమయాల్లో సరైన వైద్య సేవలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అలాంటి సందర్భంలో ప్రజల సమస్యను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజాపక్ష వైఖరికి నిదర్శనమని క్రాంతికుమార్ కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొడకండ్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి విషయంలో తగిన శ్రద్ధ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యపరంగా కొడకండ్ల ప్రజలు ఎదుర్కొంటున్న అంశంపై ఎమ్మెల్యే స్పందించి స్వయంగా అసెంబ్లీలో ప్రస్తావించడం అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం ఇవ్వడం దానికి స్పందించిన మంత్రి నిధుల మంజూరుకు హామీ ఇవ్వడం శుభ పరిణామని క్రాంతి కుమార్ అన్నారు. కొడకండ్ల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తే ఉమ్మడి మండల పరిధిలోని 17 గ్రామాలు, 30 తండాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఈ ఆరోగ్య కేంద్రంపై ఆధారపడుతున్న 21 గ్రామపంచాయతీల ప్రజల్లో, సుమారు 11 గ్రామపంచాయతీలకు చెందిన గిరిజనులు అధికంగా ఉన్నారని క్రాంతికుమార్ అన్నారు. ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావన పట్ల గిరిజనులు తమకు త్వరలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయాని సంతోషంలో ఉన్నారన్నారు. ఆసుపత్రి విస్తరణ జరిగితే పేద, బీద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే అవకాశం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజా ఆరోగ్యం, మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అసెంబ్లీలో పలు అభివృద్ధి అంశాలను ప్రస్తావించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఈ సందర్భంగా రామవరం గ్రామ సర్పంచ్ క్రాంతి కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఈద్గాల వద్ద ముళ్ళ చెట్ల తొలగింపు పనులు

- సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి మార్చి 18 ప్రజాజ్యోతి** రాయపర్తి మండల కేంద్రంలో రంజాన్ పండగ సందర్భంగా రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో బుధవారం కొత్త రాయపర్తి ఈద్గాలో మరియు రాయపర్తి ఈద్గా ప్రాంగణంలో ముళ్ళ చెట్లను తొలగించి డోజర్ తో శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మహమ్మద్ ఫిరోజ్ మరియు గారే కళ్యాణి విష్ణు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోజ్జేరువు పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు



**చెన్నారావుపేట మార్చి 18 (ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని బోజ్జేరువు గ్రామ ఎంపియుపిఎస్ పాఠశాలలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందస్తు ఉగాది సంబరాల్లో భాగంగా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు స్వయంగా ఉగాది పచ్చడిని తయారు చేయడం విశేషం. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను, జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను ఈ రుచులు ఎలా ప్రతిబింబిస్తాయో ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం తయారు చేసిన పచ్చడిని విద్యార్థులకు, గ్రామస్తులకు పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ...మారుతున్న కాలంలో విద్యార్థులు మన పండుగల విశిష్టతను మర్చిపోకూడదని, ఇలాంటి కార్యక్రమాలు వారిలో సేవా భావాన్ని, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, విజయేందర్ రావు, శ్వేతా శ్రీ, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**కొడకండ్ల మార్చి 18 (ప్రజాజ్యోతి ):** మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన గీత కార్మికుడు గాడిపల్లి వెంకన్న రోజువారీ వృత్తిలో భాగంగా మంగళవారం ఉదయం తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జా రటంతో చెట్టు నుండి జారి కింద పడిపోయాడు. ఈ క్రమంలో వెంకన్నకు తీవ్ర గా యాలు కాగా కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, ఏడునూతుల గౌడ సొసైటీ అధ్యక్షుడు ఎలికట్టే సోమయ్య గౌడ్, సభ్యులు ఏలికట్టే శ్రీను, ఎలికట్టే మధు, ఎలికట్టే మహేష్, ఎలికట్టే యాకయ్య, ప్రభుత్వాన్ని కోరారు.